31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శుక్రవారం 05 జూన్ 2026 | పేజీలు : 8

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 4** : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సాధారణ తనిఖీ లో భాగంగా గురువారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎంలను భద్రపరిచిన గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల ఈవీఎంలను తనిఖీ చేయడం జరుగుతుందని, గోడౌన్ లోని యంత్రాల భద్రత, సి.సి. కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తత తో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్, రాజకీయ పార్టీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక రీచ్‌ల గుర్తింపు, తవ్వకాలపై

## క్షేత్రస్థాయి అధ్యయనాలు చేపట్టాలి

- కలెక్టర్ బి.సత్య ప్రసాద్
- వర్షాకాలం అనంతరం ఇసుక నిల్వ ప్రాంతాలపై భూగర్భ జల శాఖ ద్వారా సమగ్ర అధ్యయనం చేయాలి
- ధర్మపురి గోదావరి పరిధిలో ప్రస్తుతం ఎటువంటి అధికారిక ఇసుక తవ్వకాల అనుమతులు లేవు



**జగిత్యాల ప్రతినిధి, జూన్ 04 :** ఇసుక రీచ్‌ల గుర్తింపు, తవ్వకాలపై క్షేత్ర స్థాయి అధ్యయనాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. జిల్లాలో ఇసుక నిల్వ ప్రాంతాల గుర్తింపు, భూగ ర్భ జల శాఖ సాధ్యాసాధ్యాల నివేదికలు, స్థానిక అవసరాలు , ప్రభుత్వ పనుల కోసం ఇసుక అందుబాటుపై జిల్లా స్థా యి ఇసుక సమన్వయ కమిటీ (డీ.ఎల్. ఎస్.సీ) సమావేశం గురువారం సమీకృ త జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి నిర్వహించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం జగిత్యాల జిల్లా లో ఇసుక రీచ్‌లు అందుబాటులో లేవని, వర్షాకాలం అనంతరం పరిస్థితులను సమీక్షించి ఇసుక లభ్యత ఉన్న ప్రాంతాలను గుర్తించాలని అధికారులను ఆదేశిం చారు. వర్షాకాలం ముగిసిన తర్వాత భూ గర్భ జల శాఖ ద్వారా సమగ్ర అధ్య యనాలు నిర్వహించి భవిష్యత్తులో ఇసుక తవ్వకాలకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బలహీన వర్గాల గృహ నిర్మాణాల కోసం మినహా ప్రతి ఇసుక లావాదేవీ ఆన్‌లైన్ విధానంలోనే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక తవ్వ కం, రవాణా, విక్రయాల్లో పూర్తి పారద ర్శకత పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధర్మపురి మండల పరిధిలో గోదావరి నదిలో ప్రస్తుతం అధికారికంగా ఎటువంటి ఇసుక తవ్వకాల అనుమతులు లేవని కలెక్టర్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, రవాణా జరగకుండా రెవెన్యూ, పోలీసు, గనుల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదే సమయంలో గోదావరి పరివాహక ప్రాంతంలో అనువైన ఇసుక నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇబ్రహీం పట్నం నుంచి గోదావరి నది పరిధిలో అనువైన ఇసుక రీచ్‌లను గుర్తించి ప్రభుత్వ -2లో



### టిఎంయుఎస్ గ్లోబల్

## టెక్నాలజి కేంద్రం ప్రారంభం

**వెయ్యి మందికి కొత్తగా ఉద్యోగాలు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4.** అమెరికా టెలికాం దిగ్గజం టిఎంయూఎస్ (టి-మొబైల్ యుఎస్) గ్లోబల్ సొల్యూషన్స్ నూతన గ్లోబల్ టెక్నాలజి సెంటర్ ను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం నాడు హైటెక్ సిటీలో ప్రారంభించారు. 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ భారీ టెక్నాలజి సెంటర్ వచ్చే ఏడాది చివరి నాటికి వెయ్యి మంది -2లో



### ఆదాయం వచ్చే

## పంటల వైపు మొగ్గు చూపాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణా రావు**




**చురకలు ప్రతినిధి,భూపాలపల్లి, జూన్ 04 :** రైతులు సాంప్రదాయ పంటలకు స్వస్తి పలికి, ఎక్కువ ఆదాయం ఇచ్చే ప్రత్యామ్నాయ పంటల సాగు (పంట మార్పిడి) వైపు దృష్టి సారించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం'లో భాగంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలం మైలారంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం

**- రైతు సంక్షేమం పంట వ్యర్థాలు కాల్చొద్దు:** పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల భూమిలో రసాయన సమతుల్యత దెబ్బతిని, దిగుబడి తగ్గుతుంది. రైతులు వ్యర్థాలను కాల్చకూడదు. భూమి పట్టాల జారీ: ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా పట్టాలు లేని రైతులకు 'భూ భారతి' ద్వారా పట్టాలు అందిస్తాం. జిల్లాలో ప్రస్తుతం 8 వేల ఎకరాల్లో సర్వే జరుగుతోంది. గోదాముల నిర్మాణం: ?50 కోట్లతో 20 వేల టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మిస్తున్నాం. మహిళలు పరిశ్రమలు, గోదాముల నిర్మాణానికి ముందుకు రావాలి. ఘనపురం రిజర్వాయర్ కాలువల మరమ్మత్తుల కోసం 32 కోట్లు మంజూరు చేశాం. -2లో

### ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై

## ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలి**

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సమీక్ష**



చురకలు ప్రతినిధి సిరిసిల్ల, జూన్ 04 : జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, వ్యవసాయ శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అం శాలపై అడిగి తెలుసుకున్నారు. అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగు ణంగా హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. కొనుగోళ్ల తుది దశకు -2లో

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్**

**-బాధితులకు చెక్కుల పంపిణీ**



**చురకలు విలేఖరి,బుగ్గారం,జూన్ 4 :** అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం అని బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పేర్కొన్నారు. వివిధ కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొంది సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఏడుగురు లబ్ధిదారులకు మంజూరైన నాలుగు లక్షల రూపాయల చెక్కులను గురువారం రోజు బుగ్గారం గ్రామపంచాయతీ ఆవరణ వద్ద సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగా లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్,వార్డు సభ్యులు పోగుల సమత తిరుపతి, పెద్దణవేని శంకర్,కోడిమ్యాల రాజన్న, తాడెపు లింగన్న, మసర్తి నర్సయ్య, నగునూరి వెంకన్న, పోగుల చిలుకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 4 :** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని కమాన్ పూర్ మండలం గుండారం సర్పంచ్ అన్నారు. గురువారం గుండారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభను  సర్పంచ్  జంగిలిపోచాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.గ్రామ సభలో వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ -మన సంరక్షణ, మొక్కల పెంపకం - వాటి సంరక్షణ, ఓటర్ల జాబితా భద్రత మరియు సమగ్ర నిర్వహణ, వరదల నివారణ చర్యలు మరియు భద్రత అంశాలపై విస్తృతంగా చర్చించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాదినేని ప్రియాంక, ఎస్సై కొట్టే ప్రసాద్, వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి, తహసిల్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సతీష్, గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్, ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్, బొడ్డు రవి,గాదెలత,పిడుగు కవిత,పిడుగు ఎల్ఐసి సది, గరిగంటి పద్మ, రాచకొండ రజిత,వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి... ఉచిత బోధన పొందండి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 4 :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి ఉచిత బోధన మరియు ఇతరత్రా పథకాలు పొందాలని జూలపల్లి సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయికుమార్ అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయి కుమార్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా లభిస్తుందని అలాగే మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫారాలు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వేముల సత్యనారాయణ ఇరుగురాల రమేష్ యూద్ధమారి పద్మ సోప్పరి సంతోష్ కుమార్ బొల్లంపల్లి సంతోష్‌కుమార్ వివోఏలు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గ్రామంలో ర్యాలీ తీయడం జరిగింది.

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

**-మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి**

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల ప్రతినిధి , జూన్ 04 :** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా కథలాపూర్ మండలం కలికోట గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు.అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్.డి.వో జివాకర్ రెడ్డి,  డి.టి.ఓ సంధాని, డి.సీ. ఎస్.ఓ. జితేందర్ రెడ్డి, తహసిల్దార్ రమేష్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# టిఎంయుఎస్ గ్లోబల్ టెక్నాలజి కేంద్రం ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి...**
నిపుణులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది. ఇప్పటికే 450 జిసిసి కేంద్రాలకు నెలవుగా మారిన హైదరాబాద్ ఈ ఆధునిక కేంద్రంతో మరింత గుర్తింపును తెచ్చుకుంటుందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు అన్నారు. తమ ప్రభుత్వం సృష్టించిన అత్యంత అనుకూలమైన ఎకో సిస్టం వల్ల సాంకేతికత, ఇంజనీరింగ్, జీవ విజ్ఞానాల ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణా గ్లోబల్ కంపెనీలను ఆకర్షిస్తోందని ఆయన వివరించారు. విభిన్న రంగాలకు చెందిన నిపుణులైన మానవ వనరులు అందుబాటులో ఉన్నందున అనేక సంస్థలు తమ నూతన కేంద్రాల ఏర్పాటు, తదుపరి విస్తరణల కోసం ఇక్కడి వస్తున్నాయని శ్రీధర్ బాబు వెల్లడించారు. సెమీకండక్టర్స్, బ్యాంకింగ్/ఫైనాన్స్, రిటైల్, జీవ విజ్ఞానం (లైఫ్ సైన్సెస్), బ్యూటీ రంగాలకు సంబంధించిన జిసిసి కేంద్రాలు ఇక్కడ నుంచి ప్రపంచవ్యాప్తంగా తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయని శ్రీధర్ బాబు చెప్పారు. పలు ఫార్చ్యూన్-500 కంపెనీలు తెలంగాణాలో తమ జిసిసిలు, సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీ-మొబైల్ యుఎస్ అమెరికాలోని అతిపెద్ద వైర్లెస్ నెట్‌వర్క్ ఆపరేటర్లలో ఒకటిగా ఉంది. ఇది 14 కోట్లకు పైగా వినియోగదారులకు సేవలు అందిస్తూ, తదుపరి తరం కనెక్టివిటీ పరిష్కారాలకు అవకాశం కల్పిస్తోంది.సంస్థ గ్లోబల్ సొల్యూషన్స్ వైస్ ప్రెసిడెంట్ చంద్ర గుప్త, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆదాయం వచ్చే  పంటల వైపు మొగ్గు చూపాలి

**విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు...**
ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నాం కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి.నియోజకవర్గానికి ఒక మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను 200 కోట్లతో 40 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం, నాణ్యమైన ఆహారం, అల్పాహారం అందిస్తాం.

**నియోజకవర్గ అభివృద్ధి పనులు**
500 కోట్లతో బైపాస్ రోడ్డు, చెల్పూర్ నుండి గూడెప్పాడు వరకు 4 లేన్ల రహదారి అభివృద్ధి పనులు చేపట్టనున్నాం.60 ఎకరాల్లో పారిశ్రామిక పార్కును (ఇండస్ట్రియల్ పార్క్) ఏర్పాటు చేస్తున్నాం.సర్పంచులు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి. ప్రతి ఇంట్లోనూ, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షించాలి.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ రాహుల్ శర్మ**
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ఈ నెల 12 వరకు జరిగే గ్రామ/వార్డు సభలకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.వాతావరణ హెచ్చరికలతో ఈ ఏడాది 'ఎల్ నినో' ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున, వర్షాభావ పరిస్థితులకు తగినట్లుగా ఏ పంటలు వేయాలో వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి.

**పరిశుభ్రత - ఓటరు నమోదు:** వర్షాకాలం దృష్ట్యా మురుగు కాలువలను శుభ్రం చేయాలని, ఘన వ్యర్థాల నిర్వహణ పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, సీఐ కరుణాకర్, సర్పంచ్ సమ్మయ్య నాయక్, పీఏసీఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్‌ల గుర్తింపు, తవ్వకాలపై...

**మొదటి పేజీ తరువాయి....**
మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ గనుల అభివృద్ధి సంస్థ (టీజీఎంఐడీసీ)కు అప్పగించే ప్రక్రియను చేపట్టాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో భూగర్భ జల శాఖ సమర్పించిన సాధ్యాసాధ్యాల నివేదికలను కమిటీ పరిశీలించింది. పెద్దవాగు, గోదావరి నదిలో గుర్తించిన ఇసుక నిల్వ ప్రాంతాలపై సంబంధిత శాఖల అధికారులు నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సమీక్షించింది. భూగర్భ జల శాఖ నివేదికల ప్రకారం కొన్ని ప్రాంతాలు ప్రస్తుతం ఇసుక తవ్వకాలకు అనుకూలంగా లేవని కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుసూదన్, జి. నర్సింహా రావు, దివాకర్ రెడ్డి, జిల్లా భూగర్భ జల అధికారి శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ఈ. మురళి, గనులు మరియు భూగర్భశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై

# ప్రత్యేక దృష్టి పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి...** చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనా లను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ధాన్యానికి అనుగుణంగా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిం చాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# దొంగతనానికి పాల్పడుతున్న భార్యాభర్తల అరెస్ట్

### -నగల స్వాధీనం, రిమాండ్ కి తరలింపు




**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం జూన్ (04) :** దొంగతనానికి పాల్పడుతున్న భార్యాభర్తల అరెస్ట్ చేసి వారివద్ద నుండి నగల స్వాదినం చేసుకుని గురువారం రిమాండ్‌కి తరలించారు.జగిత్యాల జిల్లా మెట్‌పల్లి సర్కిల్ పరిధిలోనీ ఇబ్రహీంపట్నం ,మల్లాపూర్,మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లోనీ దేవలయాలలో వరుస దొంగతనాలు జరుగుతుండగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి డిఎస్పి రాములు ఆధ్వర్యంలో మెట్‌పల్లి సిఐ బి సురేష్‌బాబు నేతృత్వంలో మెట్ పల్లి ఎస్ఐ కిరణ్‌కుమార్,మల్లాపూర్ ఎస్ ఐ అనిల్,ఇబ్రహీంపట్నం ఎస్ఐ జి నవీన్ కుమార్ ఐడి పార్టీ కానిస్టేబుల్ విశాల్,కిరణ్ ప్రణయ్‌లతో కలిసి గాలిస్తుండగా సిసి ఫుటేజ్ ఆధారంగా దొంగలను గుర్తించి వారికోసం గాలిస్తుండగా దొంగలు వెల్లుల్ల గ్రామానికి చెందిన ఆరే శంకర్ (50)లు మరియు అతని భార్య ఆరే అనూష (45)లు మరి కొందరు కలిసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్, వర్షకొండ, తిమ్మాపూర్, వేములకుర్తి గ్రామాల్లోని పలు దేవలయాలలో మెట్‌పల్లి మండలం ఆత్మకూరు,వేంపేట్ , మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ ,రాఘవపేట్ లోని పలు దేవలయాలలో కథలాపూర్ మండలంలోని ఊట్పల్లి గ్రామంలో మొత్తంగా 8 కేసులలో నిందితుల గా ఉన్న వీరిని నమ్మకదగిన సమాచారం మేరకు నిందితులను పట్టుకొని విచారించగా ఎనిమిది కేసులలో పైన తెలిపిన గ్రామాల్లోని టెంపుల్ లలో దొంగతనం చేసినట్లుగా ఒప్పుకోగా, వారి వద్ద నుండి వారు దొంగతనం చేసిన దొంగ సొత్తు 20గ్రాముల బంగారం,1.250 కేజీల వెండిని స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ఇబ్రహింపట్నం ఎస్ ఐ పెర్కోన్నారు.



# ప్రగతి ప్రణాళిక ప్రత్యేక గ్రామ సభలు





**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం జూన్ (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని అయా గ్రామ పంచాయతీ.కార్యలయలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ప్రత్యేక గ్రామ సభలు గురువారం నిర్వహించారు.వర్షాకాల ముందస్తు చర్యలు తీసుకోవడం, ఘన వ్యర్థాల నిర్వహణ సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ 2026 నిబంధనలు వాటి పై చర్చ,జల సంరక్షణ - మన సంరక్షణ, వన మహోత్సవం పర్యావరణ పరిరక్షణ, సురక్షితమైన త్రాగు నీరు,ఎల్నినో కారణముగా వ్యవసాయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మహిళా సంరక్షణ పై అవగాహన ,జాగ్రత్తగా గమ్యం చేరుకోవడం అంశాల పైన ప్రజలందరికీ అవగాహన కల్పించడం కోరకు అన్ని అంశాలను చదివి వాటి పైన చర్చించి తీర్మానించడం జరిగింది. అమ్మక్కపేట, కోమటికొండపూర్ గ్రామాలలో ఎంపిడిఓ సిహెచ్ గణేష్ మాట్లాడుతూ శానిటేషన్, సురక్షితమైన త్రాగు నీరు మరియు పరిశుభ్రత ల పైన అవగాహన కల్పించారు, తహశీల్దార్ వర ప్రసాద్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ఎలెక్షన్ ఓటర్ ప్రక్రియ పైన వివరించారు ఎస్ ఐ నవీన్ మాట్లాడుతూ మహిళా సంరక్షణ,పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు కాశీరెడ్డి భాస్కర్, కొప్పెల పద్మజ, పంచాయతీ కార్యదర్శి సరిత, సోనీ, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్ర ప్రాంగణంలో హరితహారం



**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం జూన్ (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఆయా గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాల వద్ద గురువారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ కేంద్రాల వద్ద హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలను చేపట్టారు. అంగన్వాడి కేంద్రాలలో తమ పిల్లలను పంపించాలని అంగన్వాడి టీచర్లు గ్రామస్తులను కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అప్రమత్తత చర్యలు

### -ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ ఏఈ సతీష్

**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం జూన్ (04) :** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఎప్పటికప్పుడు అప్రమత్తత చర్యలు చేపడుతున్నామని ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ ఎఈ సతిష్ అన్నారు.శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్,తిమ్మాపూర్ ,తిమ్మపుర్ తండా,యామపుర్,వేములకుర్తి గ్రామాల లోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు ఎస్‌సి సుదర్శనం,డిఈ మధుసూదన్ ఆదేశాల మేరకు తొలగించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ను అందించాలని లక్ష్యంతో సంస్థ పనిచేస్తుందన్నారు. వినియోగదారుల కోసం సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తుందన్నారు.



ఈకార్యక్రమంలో సినియర్ లెన్ ఇన్ స్పెక్టర్ నర్సయ్య,లెన్ ఇన్ స్పెక్టర్ నల్లల ఫ్రాంక్లిన్,లైన్ మెన్ లు కోలిపాక రాజు,తంగళపెల్లి శ్యాం, ఎ ఎల్ ఎం లు చింతకింది రవి,అన్మాన్ నునే శ్రీధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చి, ప్రయాణికులకు రక్షణ కల్పించిన ట్రాఫిక్ పోలీసులు

### -అభినందించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 04 :** నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా, ప్రమాదకరంగా మారిన రహదారి గుంతలను స్వయంగా పూడ్చి ప్రయాణికులకు రక్షణ కల్పించిన ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ (RSI) శ్రీ ఎస్. శ్రీకాంత్ మరియు వారి సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... కేవలం ట్రాఫిక్ నియంత్రణకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతతో వాహనదారుల భద్రత కోసం శ్రమించిన ఆర్.ఎస్.ఐ శ్రీకాంత్ చొరవ ఎంతో ప్రశంసనీయ మన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడటంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, విశేష సేవలు అందిస్తున్న కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది యావత్ బృందాన్ని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.


## ఘనంగా విలేఖరి జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 04 :** ఎల్లారెడ్డిపేట మండల ప్రజా తీర్పు విలేఖరి శ్రీరామోజు శేఖర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఎల్లారెడ్డిపేట మండల వివిధ దినపత్రికల విలేకరులు జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేసి శేఖర్‌కు తినిపించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.నిండు నూరేళ్లు మరెన్నో జన్మ దినోత్సవాలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.జన్మదిన వేడుకల్లో సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి కట్టెల బాబు కందుకూరి రవి కొండ్లేపు జగదీష్ గుర్రాల చంద్రమోహన్ రెడ్డి పందిర్ల రవికాంత్ చక్రి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## బచ్ పన్ స్కూల్ నవీన్ రెడ్డికి గౌరవ డాక్టరేట్

### -పలువురి అభినందనలు




**జగిత్యాల ప్రతినిధి, జూన్ 4 :** జగిత్యాల బచ్ పన్ ప్లే స్కూల్,అకాడమీక్ హైట్స్ ప్రైమరి స్కూల్ డైరెక్టర్, కరెస్పాండెంట్,వల్లంపల్లి మాజీ సర్పంచ్ వెల్మ నవీన్ రెడ్డికి అమెరికాలోని మేరీలాండ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన 36వ వరల్డ్ స్కూల్ సుమ్మిట్ లో ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యారంగంలో అందిస్తున్న విశిష్ట సేవలకు గాను ఈ గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ బచ్ పన్, అకాడమీక్ హైట్స్ ప్రైమరి స్కూల్ ద్వారా జగిత్యాలకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయనకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

## -జిల్లా విద్యాధికారి రాము




**జగిత్యాల ప్రతినిధి, జూన్, 04 :** ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని వారి సేవల ద్వారానే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా అందుతుందని జిల్లా విద్యాధికారి రాము అన్నారు ఈరోజు భీమారం మండల్ లోని రంగాపూర్ లో ఈనెల మూడు నుండి 18 వరకు జరుగుచున్న జయశంకర్ బడిబాట ర్యాలీలో పాల్గొని అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతో పాటు సంస్కారం నేర్పబడుతుందని వారన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తో పాటు ఈ విద్యా సంవత్సరం ఉదయం అల్పాహారం అందించడం జరుగుతుందని అదేవిధంగా 9 రకాల వస్తువులతో కూడిన కిట్లు కూడా అందించబడతాయని జిల్లా ఈ సంవత్సరం కొత్తగా 26 ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభిస్తున్నామని ఈ సంవత్సరం బాసర ట్రిబుల్ ఐటీ లో 126 మంది విద్యార్థులకు సీట్లు సాధించడం జరిగిందని నేడు సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వారందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని వారన్నారు అందుకని గ్రామ ప్రజలు అందరు సహకరించి విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని వారన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలుగా తీర్చిదిద్దబడతారని వారన్నారు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చి ప్రభుత్వ పాఠశాలను బలోపితం చేయాలని వారన్నారు అనంతరం బాసర ట్రిబుల్ ఐటీ లో సీట్ సాధించిన విద్యార్థికి గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల ను సన్మానించారు అనంతరం విద్యార్థులకు పి అర్ టి యు టి ఎస్ సంఘం సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియలను అందజేశారు అనంతరం ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల తో మాట్లాడారు జిల్లా విద్యాధికారి ని గ్రామ ప్రజలు సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మకిలి కావేరి కుమార్ మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఉప సర్పంచ్ బోయిని పెల్లి రాంమోహన్ రావు మేడిపల్లి మండల విద్యాధికారి లక్ష్మి నరసయ్య స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకట్ రమణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న సిఆర్పి బర్ల నారాయణ ఉపాధ్యాయులు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామసభల్లో పోలీసుల అవగాహన కార్యక్రమాలు

## -రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనపై ప్రజలకు సూచనలు



**జగిత్యాల ప్రతినిధి, జూన్ 04 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన గ్రామ సభల్లో పోలీసు అధికారులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ గ్రామసభల్లో పోలీస్ అధికారులు ప్రజలతో నేరుగా మమేకమై ప్రజల భద్రత,యువత భవిష్యత్తు, సంబంధించిన పలు అంశాలను వివరించారు.రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రతా ప్రచారం గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగ్,వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియో గించడం ప్రమాదాలకు కారణమవు తాయని హెచ్చరించారు.అదేవిధంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొంటూ గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి విక్రయాలు,రవాణా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యం లో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అధి కారులు సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, ఏటీఎం పిన్ నంబర్లు,వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు.ఫేక్ కాల్స్, సందేశాలు,సోషల్ మీడియా లింకులు,ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.మహిళలు,చిన్నారుల భద్రత, బాల్య వివాహాల నిర్మూలన,మహిళలపై వేధింపుల నివారణ,ప్రజా ఆస్తుల పరిరక్షణ,గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర వంటి అంశాలపై కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.



# రహదారి నిధులకు నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం



**జగిత్యాల ప్రతినిధి, జూన్, 4 :** తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం,జగిత్యాల ప్రాంత రహదారి ప్రాజెక్టులకు ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ సీనియర్ నాయకులు గురువారం జగిత్యాల తహసీల్ చౌరస్తా వద్ద పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు .ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రం తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, కొత్త రహదారుల నిర్మాణంతో జిల్లాలో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రయాణ సమయం తగ్గుతుందని తెలిపారు. దీని వల్ల వ్యాపార, వాణిజ్య రంగాలు అభివృద్ధి చెంది స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏ సీ ఎస్ రాజు, సిపెల్ని రవీందర్, కౌన్సిలర్ అరవ లక్ష్మి, నరెందుల శ్రీనివాస్, అంకర్ సుధాకర్, చీటీ శేకర్ రావు, లింగాల శ్రీకాంత్ రావు, టకుర్ కిషోర్ సింగ్, ఎడమల వెంకట్ రెడ్డి, తకూర్ విద్య సింగ్, పోరండ్ల భిక్షపతి, గోదిశేల నాగరాజు, ఎండి సుమీర్, కుర్మచలం సతీష్, కస్తూరి రాజు, బలేటి ఎర్ర శ్రీనివాస్, బిట్టు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొడిమ్యాల ఫారెస్ట్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



**జగిత్యాల, జూన్ 04 :** రూ.80 వేల లంచం తీసుకుంటూ ఎఫ్ఆర్ఓ మొయినొద్దీన్ పట్టుబాటు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని ఫారెస్ట్ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా రూ.80 వేల లంచం తీసుకుంటుండగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) మొయినొద్దీన్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం.ఫిర్యాదు మేరకు పక్కా ప్రణాళికతో వల పన్నిన ఏసీబీ అధికారులు, లంచం స్వీకరిస్తున్న సమయంలోనే అధికారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కార్యాలయంలో తనిఖీలు నిర్వహించి సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనతో కొడిమ్యాల ఫారెస్ట్ శాఖలో కలకలం రేగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భర్తీపూర్ బాబా వికృత చేష్టలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలి



**జగిత్యాల ప్రతినిధి, జూన్, 04 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, భర్తీపూర్ మోహన్ బాబా వికృత చేష్టలపై గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో యూట్యూబ్ ఛానల్లో పత్రికా ప్రకటనల్లో విస్తృతంగా ప్రచారంలో ఉన్న ఇంతవరకు విచారణ జరిపి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని సిపిఎం పార్టీ జగిత్యాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని,సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ నాయకత్వంలో ఈరోజు జిల్లా ప్రతినిధి బృందం భర్తిపూర్ గ్రామాన్ని దర్గాను శివాలయ ట్రస్టును సందర్శించి స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించడం జరిగిందని,సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఇందూరి సులోచన, అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు సుధారాణి, అధ్యక్షురాలు వల్లపు సుజాత, సిపిఎం సీనియర్ నాయకులు నరసయ్య ల బృందంలో ఉన్నారు.తక్కువ సమయంలో అడ్డదారిలో డబ్బులు సంపాదించడం కోసం బాబా అవతారం ఎట్టిన మోహన్ బాబా హిందూ ముస్లిం ప్రజల విశ్వాసాలు, నమ్మకాలను సొమ్ము చేసుకోవడానికి దర్గా / శివాలయం ట్రస్టు నిర్మించి అడ్డదారులు డబ్బులు సంపాదించడం మొదలు పెట్టాడు, తక్కువ సమయంలోనే కోట్లాది రూపాయలు సంపాదించాడని సిపిఎం నాయకురాలు సులోచన ఆరోపించారు.మహిళల భక్తి విశ్వాసాలను ఆకట్టుకొని తన మహిమల ద్వారా బాధలకు విముక్తి కలిగిస్తా, సంతాన సౌఫల్యం చేస్తా, మూడవిశ్వాసాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నాడని , భక్తి రూపంలో మహిళలను లొంగదీసుకుని వికృత రూపాలకు శారీరక సంబంధాలు ఏర్పరచుకొని సీక్రెట్ కెమెరాల ద్వారా వీడియోలు ఫోటోలు తీయించి బ్లాక్ మెయిల్ చేస్తూ శారీరక అవసరాలు తీసుకోవడం లేదా డబ్బులు డిమాండ్ చేయడం జరుగుతుందని గత నెల రోజులుగా ఈ ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం జరుగుతుందని,బయటపడిన వీడియోలు ఫోటోలు చాలా జూగుబ్సాకరంగా బాబా మహిళలతో గడిపిన తీరు చాలా దారుణంగా ఉన్నాయని,ఇప్పటికే ఒక మహిళకు సంతానం కల్పిస్తానని 80 వేల రూపాయలు తీసుకొన్నట్లు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో మోసం చేసిన ఎఫ్ఐఆర్ కాపీ నమోదయిందని,ఢిల్లీలో డేరా బాబా లాగా జగిత్యాలలో మరొక భర్తీ పూర్ బాబా బాగోతాలు విస్తృతం కాకముందే..జిల్లా యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలని బాబా చర్లపై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ జగిత్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని ఆపార్టీ నాయకురాలు సులోచన పేర్కొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**-మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 4 :** యువత గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ సూచించారు. గురువారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సుభాష్ నగర్ బస్తీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నిర్మూలన పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు ,యువత భవిష్యత్తుపై,ఆరోగ్యంపై అది చూపే ప్రతికూల ప్రభావాల గురించి స్పష్టంగా వివరించారు.గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఆన్లైన్ మోసాలు, ఓటిపి మోసాలు, ఫేక్ ఇన్వెస్ట్మెంట్ స్కీములు, సోషల్ మీడియా మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి అనుమానాస్పద కాల్స్, మెసేజ్ లు, వాట్సప్ లింక్ లకు స్పందించవద్దని కోరారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.మహిళల భద్రత కోసం పోలీసుశాఖ చేపడుతున్న చర్యలను వివరించి ఎక్కడైనా వేధింపులు ఎదురైతే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. మున్సిపల్ అధ్యక్షురాలు దావ స్వాతి రమేష్ మాట్లాడుతూ యువత మహిళల్లో మాతృ మూర్తి, సోదరి లను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ చిలుముల కిరణ్ కుమార్ లతోపాటు మహిళలు, యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మ్యూల్ అకౌంట్స్ ద్వారా సైబర్ నేరగాళ్లతో

# చేతులు కలిపిన నిందితుల అరెస్ట్

**-జిల్లా ఎస్పీ జానకి షర్మిల**




**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 04 :** డబ్బు ఆశతో తమ బ్యాంకు ఖాతాలు, ఏటీఎం కార్డులు, చెక్‌బుక్స్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలను సైబర్ నేరగాళ్లకు అప్పగించి ఆన్‌లైన్ మోసాలకు సహకరించిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. లోకేశ్వరం,సోన్ మండలాలకు చెందిన ఈ ఐదుగురు నిందితుల ఖాతాల ద్వారా సుమారు 8.18కోట్ల రూపాయలకు పైగా లావాదేవీలు జరిగినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది.కేసు వివరాల ప్రకారం, నిందితులు 2024 సంవత్సరం నుంచి తమ పేర్లతో పాటు వ్యాపార సంస్థల పేర్లపై వివిధ బ్యాంకుల్లో కరెంట్ ఖాతాలు ప్రారంభించి,వాటికి సంబంధించిన ఏటీఎం కార్డులు, చెక్‌బుక్స్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలను సైబర్ నేర ముఠాలకు అందజేశారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో అమాయకులను ఆన్‌లైన్ మోసాలకు గురిచేసి సంపాదించిన డబ్బును ఈ ఖాతాల ద్వారా స్వీకరించి, వీరు నిర్వహించిన వివిధ బ్యాంకు ఖాతాల విశ్లేషణలో భారీ మొత్తంలో లావాదేవీలు జరిగినట్లు బయటపడింది. లోకేశ్వరం మండలానికి చెందిన ముగ్గురు నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, సోన్ మండలానికి చెందిన మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకోవడం జరిగింది.వీరికి సంబంధించిన ఇతర బ్యాంకు ఖాతాలు,సైబర్ నేర ముఠాలతో ఉన్న సంబంధాలు,కమీషన్ చెల్లింపులు, డిజిటల్ ఆధారాలపై మరింత లోతైన విచారణ కొనసాగుతోందని ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డబ్బు ఆశతో తమ బ్యాంకు ఖాతాలు, ఏటీఎం కార్డులు, చెక్‌బుక్స్, మొబైల్ నంబర్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలను ఇతరులకు అప్పగించవద్దని హెచ్చరించారు.అలాంటి చర్యలు సైబర్ నేరాలకు సహకరించినట్లుగా పరిగణించబడతాయని, అనుమానాస్పద సైబర్ కార్యకలాపాలు గమనించిన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కేసు చేదనలో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, ముధోల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ,ఎస్.ఐ లు గోపి, అశోక్, సిబ్బందిని ఎస్పీ.జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు.

# భూపాలపల్లి నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్‌గా సిరాజ్ హుస్సేన్

**-బీఎల్ఏల శిక్షణలో భూపాలపల్లిని ఆదర్శంగా నిలుపుతాం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (భూపాలపల్లి) జూన్ 4 :** ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలకు సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్ల ( బి ఎల్ ఏలు) శిక్షణ, సమన్వయ బాధ్యతల కోసం భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్‌గా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు సిరాజ్ హుస్సేన్‌ను పీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ నియమించారు.ఈ సందర్భంగా సిరాజ్ హుస్సేన్ మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లకు సమగ్ర శిక్షణ అందించి, వారి సామర్థ్యాలను పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపడతామని చెప్పారు. బీఎల్ఏల శిక్షణ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఎన్నికల జాబితాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అవగాహన, శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించి, కాంగ్రెస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు పార్టీ నాయకత్వానికి, ఇతర నాయకులకు సిరాజ్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు.

## తీర్థయాత్రలకు వెళ్లిన దుమాల గ్రామస్తులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 04 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామ సర్పంచ్ శరవింద్ వివిధ కులాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన గ్రామస్తులతో కలిసి రెండు టూరిస్ట్ బస్సులలో గురువారం యాదగిరి గుట్ట,స్వర్ణ గిరి,కొమురవెల్లి మల్లన్న,మానస దేవి టెంపుల్,వర్గల్ సరస్వతి టెంపుళ్ళ దర్శనానికి తరలివెళ్లారు.ఈ సందర్భంగా సర్పంచ్ శరవిందుతో పాటు గ్రామస్తులు స్వామివారిని దర్శించుకుని గ్రామస్తులతోపాటు తన కుటుంబాన్ని చల్లగా చూడాలని ఈ వర్ష కాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పాడిపశులు పిల్లలు అందరూ చల్లగా ఉండాలని స్వామివారి కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ శరవిందు తన సొంత ఖర్చులతో గురువారం యాత్రలకు వెళ్లిన గ్రామస్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## నస్పూర్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**చురకలు ప్రతినిధి,మంచిర్యాల,జూన్ 4 :** మంచిర్యాల జిల్లా సిసిసి నస్పూర్ లో గురువారం ఎస్సై ప్రశాంత్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నస్పూర్ ప్రాంతంలోని దుకాణాలు, పాన్ షాపులు, టీ స్టాళ్లు, స్మోకింగ్ జోన్లు, యువత ఎక్కువగా భూమిపూడే ప్రదేశాలలో, అనుమానిత ప్రాంతాలలో ఈ తనిఖీలను చేపట్టారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయించడం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేకమైన నిఘా కొనసాగిస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ప్రధానంగా యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటమే లక్ష్యంగా పోలీసులు తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల రవాణా, నిల్వ చేసే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**-లారీ ఢీకొని ప్రైవేట్ డ్రైవర్ మృతి**





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, జూన్ 4 :** రామగిరి మండలం కల్వచర్ల వద్ద రోడ్డు ప్రమాదంలో యువకుడు గురువారం సాయంత్రం మృతి చెందాడు. మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారిపై కల్వచర్ల గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కల్వచర్ల గ్రామానికి చెందిన మరుపక రమేశ్(35) దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్వచర్ల కు చెందిన మరపాక చెందిన రమేశ్ (35) అనే ప్రైవేట్ డ్రైవర్ తన బైక్‌పై వెళ్తుండగా, వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు.సమాచారం అందుకున్న రామగిరి పోలీసులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు.

# నేటి నుంచి రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ క్రీడలు

**-3 రోజుల పాటు జగనున్న క్రీడలకు ఏర్పాట్లు పూర్తి**
**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి,జూన్ 04 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ క్రీడ పోటీలను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. 5,6,7 మూడు రోజులపాటు జరిగే ఈ క్రీడా పోటీలకు రాష్ట్రస్థాయిలో సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేకమంది క్రీడాకారులు రానున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇంత పెద్ద స్థాయిలో బాస్కెట్బాల్ క్రీడలు నిర్వహించలేదని, ఈసారి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రీడలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య,వార్డు కౌన్సిలర్ అప్పం కిషన్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ద్వారా అభివృద్ధి సాధించాలి

**-మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సబేరా బేగం వెల్లడి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 04 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ పోతిరెడ్డిపల్లి అగ్రహారం హరిదాస్ నగర్ పధిర రాగట్లపల్లి గ్రామాలలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరై అబేర బేగం గురువారం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వివిధ అభివృద్ధి పథకాలను ప్రజల దరిచేరే విధంగా అధికారులు సహకరించాలని పిలుపునిచ్చారు గురువారం హరిదాస్ నగర్ గ్రామంలో వ్యవసాయ గోదాం నిర్మాణాలకు స్థలానికి కేటాయించాలని తాసిల్దార్ సుజాతను కోరారు పధిర గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మహిళలు దిగ్విజయంగా నడిపారని అభినందించారు రాగట్లపల్లి లో సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అన్నారు పోలీసులు చెప్పిన రోడ్డు భద్రత నియమావళిని ప్రజలు పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య ఏపీఓ కొమురయ్య ఏవో రాజశేఖర్ విద్యాధికారి కృష్ణ హరి మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య సర్పంచులు మనేమ్మ సిర్రం నాగరాజు లక్ష్మయ్య మామిండ్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ పోలీస్ పేరును

# నలు దిశల వ్యాపింప చేయడం హర్షనీయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4 :** తెలంగాణ పోలీస్ పేరు ప్రతిష్టలను దేశవ్యాప్తంగా నలుమూలల వ్యాపింప చేయడం హర్షనీయమని తెలంగాణ పోలీస్ పెద్ద బాస్ లు అన్నారు. ఇటీవలే ఆల్ ఇండియా పోలీస్ యోగాసన పోటీల్లో కాంస్య పతకాన్ని సాధించిన కూరపాటి శ్రీలతను పోలీస్ బాస్ లు ఐజి డాక్టర్ గజరావు భూపాల్, డిజిపి సివి ఆనంద్ లు గురువారం హైదరాబాదులో శ్రీలత కలియడం జరిగింది.కమాన్ పూర్ లో పనిచేస్తున్న కూరపాటి శ్రీలత కాశ్య పథకాన్ని సాధించారు. హర్యానా రాష్ట్రంలోని కర్నాల్లో నీ ఇటీవలేనిర్వహించిన జాతీయ స్థాయి పోలీస్ క్రీడల్లో తెలంగాణ పోలీస్ ప్రతిష్ఠను చాటుతూ కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన మహిళా పోలీస్ కానిస్టేబుల్ శ్రీలత కూరపాటి విశేష ప్రతిభకనబరిచారు. ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్- యోగాసన" పోటీల్లో తెలంగాణ పోలీస్ తరఫున పాల్గొన్న ఆమె కాంస్య పతకం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం తరఫున యోగా పోటీల్లో పాల్గొని ఇటు తెలంగాణ రాష్ట్రానికి అటు కాళేశ్వరం జోన్ లోని రామగుండం కమిషనర్ రేటుకు పేరు ప్రఖ్యాతలు తేవడం హర్షనీయమని పేర్కొన్నారు. అలాగే జాతీయ పోటీల్లో రాణించడం గొప్ప విషయమని అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొని దేశానికే గర్వకారణంగా నిలవాలని వారన్నారు. మరిన్ని పథకాలు సాధించి మరింత పేరు తెచ్చుకోవాలని ఆమెకు సూచించారు.

## సముద్ర లింగాపూర్‌లో అశ్విని హాస్పిటల్ వారి క్రికెట్ టోర్నమెంట్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 04 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గుండారం దుమాల గంభీరావుపేట మండలం సముద్రా లింగాపూర్ టీమ్‌లు టోర్నమెంట్లో పాల్గొన్నాయి.ఈ క్రికెట్ టోర్నమెంటును సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారాం ఉప సర్పంచ్ కూరెల్లి రామచంద్ర రెడ్డిలు గురువారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎక్కల్ దేవి మహేష్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు పూజం భూమా రాజం యూత్ సభ్యులు క్రికెట్ క్రీడాకారులు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇకపై వేలిముద్రతోనే పింఛన్లు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 4 :** ఇకపై వృద్ధాప్య ఆసరా వికలాంగుల పింఛన్లు అన్ని వేలిముద్రలతోనే ఇవ్వనున్నట్టు శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ కార్యదర్శి రాజు కారోబార్ తిరుపతిరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ, ఉన్నతాధికారుల ఆదేశాలతో వేలిముద్రలు 15 రోజుల్లోనే 100% పూర్తి చేసినట్టు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామస్తులు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

## మిస్సింగ్ కేసు నమోదు




**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూన్ 04 :** వీర్నపల్లి మండలం జవహర్లాల్ నాయక్ తండా గ్రామానికి చెందిన భూక్య లలిత తన భర్త అయినా భూక్య రమేష్ తో గొడవపడి భూక్య లలిత తన ఇద్దరు పిల్లలు భూక్య వర్షిత్ భూక్య నిహాన్ లతో కలిసి తేదీ 3-06-2026 రోజున సాయంత్రం ఐదు గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయినదని భూక్య రమేష్ ఫిర్యాదు ఇయ్యగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు వీర్నపల్లి ఎస్సై వి లక్ష్మణ్ తెలిపారు.

# తక్షణ సహాయం కింద నగదు, బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 04 :** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లిలోని మహమ్మద్ అయాబ్ ఇల్లు గత రెండు రోజుల క్రితం కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైంది. వారి యొక్క నిత్యవసర వస్తువులు బట్టలు వివిధ రకాల సామాగ్రి పూర్తిగా ఖాళీ బూడిదయింది. దీన్ని చూసి చలించిపోయిన బండ లింగంపల్లి సర్పంచ్ బాలరాజు నర్సా గౌడ్ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించి, అలాగే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని ఆ కుటుంబానికి ధైర్యాన్ని నింపి అలాగే మండల తాసిల్దార్ సుజాత దృష్టికి తీసుకుపోగానే మేడం జిపిఓ ఆర్ఐ లను పంపించి సంబంధిత సమాచారాన్ని త్వరగాతీగా జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ కు వివరించి తక్షణ సహాయం కింద గురువారం 5000/- 50 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు అందించేలా కృషిచేసిన ఎమ్మార్వో సుజాత కు బండ లింగంపల్లి సర్పంచ్ బాలరాజ్ నర్సాగౌడ్‌కు హమ్మద్ అయాబ్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో బండ లింగంపల్లి పాలకవర్గం, గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్‌ను ప్రతి ఒక్కరూ చేయించుకోవాలి

**-కరీంనగర్ దారుస్సలాంలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పై హెల్ప్ డెస్క్ ఏర్పాటు**

**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**

**-31వ డివిజన్ ఖాన్ పురలో ఎస్ఐఆర్ పై ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**




**చురకలు విలేఖరి,కరీంనగర్ జూన్ 04 :** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్క పౌరుడు విధిగా చేయించుకోవాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని 31వ డివిజన్ పరిధిలో ఖాన్ పురలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై, ర్యాలీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. వర్షం పడుతున్నప్పటికీ కూడా లెక్కచేయకుండా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నేటి నుండి రాబోయే జూన్ 24వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను, ర్యాలీ ద్వారా, పాదయాత్రల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. దీంతోపాటు కరీంనగర్ దారుస్సలామ్ లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పాటు భూపాలపల్లి జిల్లాకు ఎస్ఐఆర్ కార్యక్రమ ఎంఐఎం పార్టీ ప్రతినిధిగా పెద్ద గురుతరమైనటువంటి బాధ్యతతో తనను నియమించిన ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పౌరుడిని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా విస్తృతంగా ఎంఐఎం పార్టీ ద్వారా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి తీరుతామన్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దుఅవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. జూన్ 14న ఆదివారం రోజున నగరంలోని గోదాం గడ్డ ప్రాంతంలో గల ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10గంటల వరకు ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ పై అవగాహన సదస్సు, ట్రైనింగ్ వర్క్ షాప్ ను నిష్ణాతులైన అబ్జర్వర్లతో సుమారు 1000మంది బిఎల్ఏ-2 వాలంటీర్లలకు ట్రైనింగ్ వర్క్ షాప్ ప్రోగ్రాం ఎంఐఎం పార్టీ ద్వారా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, డివిజన్ కమిటీ అధ్యక్షులు తాజుద్దీన్, సలీం, ప్రధాన కార్యదర్శి యూసుఫ్, నాయకులు అఫ్జల్,వలి, పాషా ఉద్దీన్, డివిజన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







# డీఎఫ్‌వో పాత్రపై ఏసీబీ ఆరా



**-జగిత్యాల అటవీ కార్యాలయంలో విచారణ**

**చురకలు విలేఖరి,జగిత్యాల, జూన్, 04 :** కొడిమ్యాల అటవీ రేంజి అధికారి గులాం మోయినొద్దీన్ రూ.80వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారుల కు పట్టుబడిన కేసులో జిల్లా అటవీ అధికారి (డీఎఫ్‌వో)రవి ప్రసాద్ పాత్రపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ మేరకు గురువారం జగిత్యాల అటవీ కార్యాలయంలో డీఎఫ్‌వోను ఏసీబీ అధికారులు విచారించారు.లంచం వ్యవహారంలో డీఎఫ్‌వోకు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్న అధికారులు, ఆయనకు చెందిన సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని పరిశీలన కోసం తీసుకున్నట్లు సమాచారం.రేంజి అధికారి లంచం స్వీకరించిన ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు.ఏసీబీ సీఐ పొన్నం చందర్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతుండగా,కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పర్యావరణ పరిరక్షణతోనే

# మానవ మనుగడ సాధ్యం

**-మాజీ ఎం.పీ. బోయినపల్లి వినోద్ కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 4 :** పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే మానవ మనుగడ సాధ్యమని మాజీ ఎంపీ, ప్రణాళిక సంఘం మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.వరంగల్ మహా నగర యూత్ ఫర్ సొసైటీ ప్రతినిధులు శుక్రవారం నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ వాల్ పోస్టర్స్ ను వినోద్ కుమార్ హనుమకొండలోని తన నివాసంలో గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, నీటి సంరక్షణను కొనసాగించాలని, అప్పుడే మానవులతో పాటు జంతువులు, పక్షులు మనుగడ సాధించడం జరుగుతుందని పేర్కొన్నారు.పర్యావరణ పర్యావరణాన్ని పరిరక్షిస్తే తప్ప మానవులకు పశు పక్షాదులకు భవిష్యత్తు లేదని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న దాని పరిణామాలు అనుభవించక తప్పని దుస్థితి నెలకొంటుందని వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.1976 ప్రాంతంలో విపరీతమైన ఉష్ణోగ్రతల వల్ల లక్షలాది పశు సంపద, వేలాదిమంది మనుషులు ప్రాణాలను కోల్పోయారని, అప్పటి పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయని, ముందు జాగ్రత్తలతోనే భవిష్యత్తు ఆధారపడి ఉందని వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు.




# సుందిల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీలో నయాజోష్

**-గ్రామశాఖ అధ్యక్షుడిగా గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్ ఎన్నిక.**

**-మంత్రి శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలిపిన గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి), జూన్ 04 :** రామగిరి మండలంలోని సుందిల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొంది. తెలంగాణ ఐటీ శాఖ మంత్రి ఆదేశాల మేరకు మంథని బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ సహకారంతో రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపు,రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్కా కొమురయ్య గౌడ్,తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చి బాబు,గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ జనగామ సదానందం,దేవాలయ చైర్మెన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్, మందల పాపిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు జనగామ కృష్ణస్వామి,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఈగ ప్రశాంత్,ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో కార్యకలాపాల విస్తరణ లక్ష్యంగా చేపట్టిన సంస్థాగత పునర్వ్యవస్థీకరణలో భాగంగాయువ నాయకుడు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్ గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ తాజా మాజీ నాయకులు, కార్యకర్తలు ప్రవీణ్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా అభినందించారు. పార్టీ పదవుల్లో యువతకు పెద్దపీట వేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తోందని నాయకులు పేర్కొన్నారు.యువత శక్తి, సేవా దృక్పథంతో గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మండల,గ్రామ, పార్టీ ఉన్నత నాయకత్వానికి,గ్రామ కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామంలోని ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని చెప్పారు. సుందిల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజలకు చేరువ చేస్తూ,గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులను భాగస్వామ్యం చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన వెల్లడించారు. గ్రామశాఖ అధ్యక్షుడి ఎన్నికలో నాతో పాటు అధ్యక్షుడి పదవి ఆశించి నాకు మద్దతు తెలిపిన గడ్డం సదానందం, తాటి సమ్మయ్య గౌడ్,దాసరి పృథ్వీ, అనవేన సంపత్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు సభ్యులకు,దేవాలయ పాలక మండలి సభ్యుడు రేకుంట్ల రవి,నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు,యువత, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.